
RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 206
శనివారం, జూలై 11, 2026, పేజీలు - 4 వెల : 2/-




## రాస్కో కేసీఆర్! భద్రాచలం రాముడిపై ఆన..

# పాతాళానికి తొక్కేస్తాం!

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. రాష్ట్రంలో పార్లమెంట్ స్థానాలు 17 నుంచి 26కి, అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కి పెరుగుతాయని సీఎం ప్రకటించారు. 36 నెలల ముందుగానే ఎన్నికల ఫలితాల జోస్యం చెబుతున్నట్లు వ్యాఖ్యానించిన ఆయన, "182 అసెంబ్లీ స్థానాల్లో 117 సీట్లు గెలిచి రెండోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. మ్మం జిల్లా మధిర నియోజకవర్గం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుభరోసా తుది విడత సాయం పంపిణీ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు
బీఆర్ఎస్ కు బొంద పెట్టారు...రాజకీయంగా పాలమూరు తనకు ప్రాణమైతే.. ఖమ్మం జిల్లా గుండెకాయ లాంటిదని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క కోరిక మేరకు మధిరకు ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు



చేస్తామని హామీ ఇచ్చారు. 2023 జూలైలో పొంగులేటి చేరిక సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలు ఉప్పెనలా వచ్చి బీఆర్ఎస్ కు బొంద పెట్టారని రేవంత్ ఎద్దేవా చేశారు. సరిగ్గా ఇప్పుడు అదే జూలై లో బీఆర్ఎస్ ను మళ్లీ మొలకెత్తనివ్వమని చింతకాని సభకు వేలాదిగా తరలి వచ్చిన మీకు అభినందనలు అంటూ తన ప్రసగించారు.
023 లో ప్రభుత్వ ఏర్పాటు నుంచి ప్రతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించి... పాపాల భైరవున్ని ఫామ్ హౌస్ లోనే బందీ చేశారు. జరగబోయే కురుక్షేత్రంలో కౌరవ కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయ ముఖచిత్రం నుంచి పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరు. వచ్చే సాధారణ ఎన్నికలు 2028 డిసెంబరులో జరగవు. 2029 మే లేదా జూన్ మాసంలో జరుగుతాయి . తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలు 26కు పెరుగుతాయి. 119 అసెంబ్లీ స్థానాలు 182 కు పెరుగుతాయి. 36 నెలల ముందుగానే వచ్చే ఎన్నికల ఫలితాల జోస్యం చెబుతున్నా.. 182 అసెంబ్లీ స్థానాల్లో 117 సీట్లు గెలిచి రెండోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది.

## రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి..



**ఖమ్మం:** రైతు భరోసా తుది విడత నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఖమ్మంలో జరిగిన రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న రేవంత్ రెడ్డి.. అన్నదాతల నిధులు విడుదల చేసేందుకు బటన్ నొక్కారు. అనంతరం భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణలో పదేళ్లపాటు బీఆర్ఎస్ రాక్షస పాలన సాగిందని సీఎం రేవంత్ అన్నారు. వారి పాలనలో రైతులకు బేడీలు వేశారని మండిపడ్డారు. దీంతో ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అనేది లేకుండా ప్రజలు చేశారని ఆయన చెప్పుకొచ్చారు.
ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఖమ్మం జిల్లాలో 2023లో ఓ అద్భుతం జరిగింది. బీఆర్ఎస్‌ను కాదని కాంగ్రెస్‌లోకి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చారు. దీంతో ఆనాడు కాంగ్రెస్‌లోకి ఉప్పెనలా జనం వచ్చారు. కారు పార్టీని ప్రజలు ఇక్కడ మళ్లీ మొలకెత్తనీయకుండా చేశారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ డబ్బు మూటలను కాంగ్రెస్ తట్టుకోలేదని కొందరు అన్నారు. అయితే, 65 సీట్లలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని చెప్పి మరీ గెలిచి చూపించాం. పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఆ పార్టీకి గుండు సున్నా వచ్చేలా చేశాం. 2023 ప్రభుత్వ ఏర్పాటు నుంచి ఏ ఎన్నికలైనా కాంగ్రెస్‌దే గెలుపు.

## కాంగ్రెస్ నేతలకు కంటి

# పరీక్షలు చేయించాలి

### : కేంద్ర మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఐఎం పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఫాతిమా మహిళా కళాశాల.. సకలం చెరువు పరిధిలో ఉ ందని బండి సంజయ్ మరోసారి ఆరోపి ం చారు. ఇది ప్రపంచమంతా చూస్తున్నా కాం గ్రెస్ ప్రభుత్వం మాత్రం చూడనట్లు నటిస్తోందని ఆయన మండిపడ్డారు. పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చివేస్తున్న ప్రభుత్వం.. అందరికీ కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు గుర్తించలేకపోతోందని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ పోస్టు పెట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు వెంటనే కంటి పరీక్షలు చేయించాల్సిన అవసరం ఉందంటూ బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధిం చారు. కాంగ్రెస్ నేతల కోసం రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలునిర్వహించాలని పిలుపునిచ్చారు.

# టీఆర్ఎస్‌ను గెలిపిస్తే..

## రైతును రాజును చేసి చూపిసా

### : కవిత

**అశ్వారావుపేట, జులై 10:** ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేనను గెలిపిస్తే.. రైతును రాజును చేసి చూపిస్తా అని ప్రజలకు ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రాగానే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతుకు ప్రత్యేక కుర్చీ వేయిస్తామని తెలిపారు. త్వరలోనే మహిళల కోసం ఒక ప్రత్యేకమైన వినూత్న ఆలోచనను చేశానని చెప్పారు. దీనిని త్వరలోనే ప్రకటిస్తానని పేర్కొన్నారు. అన్న రాజ్యం కాదు.. 'అక్క రాజ్యం' ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని తెలిపారు. కొత్త



పార్టీలో మార్పులు ఉంటాయని.. 'పాంచజన్యం' పేరుతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఎంత పెద్ద సమస్యకైనా మొదటి అడుగుతోనే పరిష్కారం.. తన ప్రయాణానికి మీ సహకారం కావాలని ప్రజలను కోరారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కొత్త గంగారం గ్రామం ఆదివాసి నాయకపోడు గ్రామాల్లో సమస్యలు వారి జీవన విధానాన్ని తెలంగాణ రక్షణ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడారు. రాజకీయాల కోసం రాలేదని.. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే మీ ము ందుకు వచ్చానని అన్నారు. వెనకబడిన ఆదివాసీ గిరిజనుల కోసమే 'తెలంగాణ రక్షణ సేన' పార్టీని స్థాపించానని వివరి ంచారు. సమాజంలో ఉన్న వెనకబడిన వచ్చానని పేర్కొన్నారు.

## నాలుగు దశాబ్దాల తర్వాత సరికొత్త చరిత్ర..

# అడుగుపెట్టిన ప్రధాని మోదీ!



**ఆక్లాండ్ (న్యూజిలాండ్), జులై 10:** భారత విదేశాంగ విధానంలో మరో కీలక అధ్యాయం మొదలైంది. ఆస్ట్రేలియాలో అత్యంత విజయవ ంతమైన పర్యటనను ముగించుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఇవాళ (శుక్రవారం) న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరానికి చేరుకు న్నారు. గత నాలుగు దశాబ్దాలలో ఒక భారత ప్రధాని న్యూజిలాండ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఈ పర్యటనకు విచ్చేశారు. విమానాశ్రయానికి చేరుకున్న మోదీకి పీఎం లక్సన్ ఆత్మీయంగా కౌగిలించుకుని సాదర స్వాగతం పలికారు.ద్వైపాక్షిక బంధానికి సరికొత్త ఊపుఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల ప్రధానులు ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. గత రెండేళ్ళుగా భారత్-న్యూజిలాండ్ మధ్య వాణిజ్యం, రక్షణ రంగాలలో అద్భుతమైన ప్రగతి కనిపిస్తోంది. ముఖ్యంగా ఈ ఏడాది ఏప్రిల్‌లో కుదిరిన 'సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలకు మరింత ఊపునిస్తుందని తెలిపింది.

## ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపండి..

# రైతులకు మంత్రి పొన్నం విజ్ఞప్తి

**సిద్దిపేట జిల్లా, జులై 10:** ఆయిల్ పామ్ సాగు పెంచడానికి 5 ఎకరాలపైన ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈరోజు(శుక్రవారం) హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో మెగా పామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ డిమాండ్‌కి తగ్గ ఉత్పత్తి లేదని.. రైతులు ఆ సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు. నర్మేటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు.జిల్లాలో 50




వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇప్పుడు 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు దాటిస్తే రూ.5 లక్షలు, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలపైన సాగు ప్రోత్సహిస్తే రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. ఎల్‌నినో రాబోతోందని.. తీవ్ర కరవు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయని మంత్రి తెలిపారు. దీంతో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా కోతుల బెడద ఉండదని.. చెప్పుకొచ్చారు.

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం..

## ఆ రైతులకు రూ.లక్షన్నర వరకూ రుణమాఫీ..

**అమరావతి:** ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతి నిర్మాణం కోసం రెండో దశ భూసమీకరణ కింద భూములు ఇచ్చే ఏడు గ్రామాల రైతులకు రుణమాఫీ చేయాలని నిర్ణయించింది. ఆయా గ్రామాలలోని రైతులకు రూ.1.50 లక్షల వరకూ రుణమాఫీ చేయాలని శుక్రవారం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో నిర్ణ యం తీసుకున్నారు. జనవరి ఆరో తేదీ 2026 లోపు తీసుకున్న రుణాలకు ఈ నిర్ణయం వర్తింప జేయనున్నారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రి పార్థసారథి ఈ వివరాలను మీడి యాకు వెల్లడించారు.రాజధాని అమరావతి ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే దిశగా ఏపీ



ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అమరావతి భవిష్యత్ అవసరాల కోసం ఏపీ ప్రభుత్వం రెండో దశ భూసమీకరణ చేపట్టిన సంగతి తెలిసిందే. అమరావతి ఇం టర్నేషనల్ ఎయిర్ పోర్టు సహా వివిధ ప్రాజెక్టుల కోసం అద నంగా భూమిని సమీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండో దశ భూసమీకరణ సజావుగా జరిగేలా ప్రభుత్వం చర్యలు చేప డుతోంది. అందులో భాగంగా అమరావతి రెండో దశ భూస మీకరణలో భూములు అందిస్తున్న ఏడు గ్రామాల ప్రజలకు ప్రభు త్వం గుడ్ న్యూస్ వినిపించింది.ఈ రైతులకు రూ.1.50 లక్షల వరకూ రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకుంది. అమరావతికి తీసుకున్నారు.

# తప్పును సరిదిద్దుకున్న తమిళనాడు సీఎం విజయ్..




**తమిళనాడు:** తమిళనాడు ప్రభుత్వంపై మద్రాసు హైకోర్టులో ఓ పిల్ దాఖలైంది. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూ ల్స్, కాలేజీల్లో రాజకీయపరమైన కార్యక్ర మాలు నిర్వహించకుండా ప్రభుత్వాన్ని ఆదేశించాలని ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పి ల్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. ప్రభుత్వం తరపున రిప్లై ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. హైకోర్టులో పిల్ దాఖలు కావడంతో తమిళనాడు ప్రభుత్వం స్కూల్స్, కాలేజీల్లో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించకూడదని సర్క్యులర్ జారీ చేసినట్లు తెలుస్తోంది.తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ పాలనాపరమైన అంశాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు. స్వయంగా ఆయనే రంగంలోకి దిగి శాఖలవారీగా వరుసగా సమీక్షలు నిర్వహించారు.. రెండు రోజుల క్రితం చెన్నైలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి అందరికి షాకిచ్చారు.

# గణితం ద్వారా సులువైన పరిష్కారాలు

**- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో వివరించిన ఐఐటీ బాంబే ఆచార్యుడు ప్రొఫెసర్ శివాజీ గణేష్**





**పటాన్‌చెరు,జూలై 10:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
'ఒక ఆలోచన, మూడు సమస్యలు, ఒక పద్ధతి' అనే సూత్రం ద్వారా మనకు ఎదురయ్యే సవాళ్లకు గణిత శాస్త్రం ద్వారా పరిష్కారాలను చూపొచ్చని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) బొంబాయికి చెందిన ప్రొఫెసర్ శివాజీ గణేష్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో 'పాక్షిక అవకలన సమీకరణాలు (పీడీఎఫ్ లు), వైవిధ్య విశ్లేషణ' అనే అంశంపై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత, గణాంక శాస్త్ర విభాగం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన వైవిధ్య విశ్లేషణ పునాదులను సదస్యులకు పరిచయం చేశారు. ఒక అంతరంలోని ప్రమేయాల నుంచి డైరిక్లెట్ సూత్రం వరకు గల ప్రయాణాన్ని వివరించారు. వైవిధ్యాల కలన శాస్త్రంలో ప్రత్యక్ష పద్ధతిని ఉపయోగించి కనిష్ఠీకరణల ఉనికిని వెల్లడించారు. ఒక సంవృత అంతరంలో అవిచ్ఛిన్న ప్రమేయంలో రేఖీయ వ్యవస్థ, ప్రమేయ అంతరాళంలో ఒక సరిహద్దు విలువ సమస్య -- అనే వేర్వేరుగా కనిపించే మూడు గణిత సమస్యలను, ఒక శక్తి ప్రమేయాన్ని కనిష్ఠీకరించే భావన ద్వారా ఎలా ఏకీకృతం చేయవచ్చో ప్రొఫెసర్ శివాజీ ప్రదర్శించారు. సమీకరణాలను నేరుగా పరిష్కరించడం ద్వారా కాకుండా, ప్రత్యక్ష పద్ధతిని (డైరెక్ట్ మెథడ్) ఉపయోగించడం ద్వారా పరిష్కారాల ఉనికిని స్థాపించవచ్చని ఆయన వివరించారు. ఈ ప్రత్యక్ష పద్ధతిలో, ఒక కనిష్ఠీకరణ క్రమాన్ని నిర్మించడం, ఒక అభిసరణ ఉపక్రమాన్ని సంగ్రహించడం, విరామం తీసుకోవడం వంటివి ఉంటాయన్నారు. గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్, ప్రొఫెసర్ బి.ఎం.నాయుడు, డాక్టర్ శివారెడ్డి శేరిల సమక్షంలో స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ మోతెహర్ రెజా అతిథిని సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి సమన్వయం చేశారు.

# బీరంగూడలో వైభవంగా 'కిసాన్ షాపింగ్ మాల్' ప్రారంభం: ముఖ్య అతిథిగా పాల్గొన్న సినీ నటి మీనాక్షి చౌదరి










**రామచంద్రపురం, జూలై 10(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
రామచంద్రపురం పరిధిలోని బీరంగూడ కమాన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'కిసాన్ షాపింగ్ మాల్' శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేయగా, యాజమాన్యం ఆమెకు ఘనస్వాగతం పలికింది. మీనాక్షి చౌదరి రిబ్బన్ కట్ చేసి షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్ అంతా కలియదిరిగి, అక్కడ ఉన్న వస్తువుల నాణ్యతను, వైవిధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మీనాక్షి చౌదరి మీడియాతో మాట్లాడుతూ.. "బీరంగూడలో ఇంత పెద్ద ఎత్తున, విశేషమైన షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేసిన యాజమాన్యానికి నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ మాల్ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇక్కడ కేవలం చీరలే కాకుండా, పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ కావలసిన అన్ని రకాల నాణ్యమైన వస్తువులు అందుబాటులో ఉండటం అభినందనీయం. షాపింగ్ మాల్ చాలా అద్భుతంగా ఉంది. నన్ను చూడటానికి వచ్చిన అభిమానులందరికీ, అలాగే ఇక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని తెలిపారు. అనంతరం నిజామాబాద్ బిజెపి ఎమ్మెల్యే సూర్యనారాయణ మాట్లాడుతూ... "మా నాన్నగారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఈ షాపింగ్ మాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నాము. సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు కూడా నాణ్యమైన వస్తువులు అందుబాటు ధరల్లో అందించాలనేదే మా ప్రధాన ఉద్దేశ్యం. 'కిసాన్ షాపింగ్ మాల్' అంటేనే నాణ్యతకు మారుపేరుగా నిలుస్తుంది. ఇది మా సంస్థకు సంబంధించిన 13వ బ్రాంచ్. ఇదే స్ఫూర్తితో ఈ నెల 20వ తేదీన ఈసీఎల్ లో మరో కొత్త బ్రాంచ్‌ను ప్రారంభిం చబోతు న్నాము" అని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు మాజీ కార్పొరేటర్లు, మాజీ చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# నిబంధనలు దాటితే కూల్చివేతలే.. అమీన్‌పూర్‌లో అక్రమ భవనాలకు ఏసీపీ ప్రసాద్ వార్నింగ్!









**అమీన్‌పూర్, జూలై 10:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ కట్టడాల పట్ల టౌన్ ప్లానింగ్ విభాగం కొరడా ఝుళిపించింది. శుక్రవారం బీరంగూడ డివిజన్, పటేల్‌గూడ ప్రాంతంలో నిబంధనలను ఉల్లంఘించి నిర్మిస్తున్న ఒక భారీ భవనాన్ని టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు సీజ్ చేశారు.

**నోటీసులు ఇచ్చినా మారలేదు..**
ఈ సందర్భంగా ఏసీపీ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ, "సదరు బిల్డర్‌కు నిర్మాణ పనులను నిలిపివేయాలని గతంలోనే పలుమార్లు నోటీసులు జారీ చేశాము. అయితే, మా హెచ్చరికలను బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా పనులు కొనసాగించారు. ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి ఉండాల్సిన బాధ్యత బిల్డర్లపై ఉంది. నోటీసులు ఇచ్చినా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ కఠిన చర్యలు తీసుకోవాల్సి వచ్చింది," అని ఆయన వివరించారు.

**అక్రమ అంతస్తుల కూల్చివేతకు సిద్ధం:**
రాబోయే రోజుల్లో అక్రమ కట్టడాల విషయంలో మరింత కఠినంగా వ్యవహరిస్తామని ఏసీపీ స్పష్టం చేశారు. "ఇకపై అనుమతులు లేకుండా ఎవరైనా నిర్మాణాలు చేపడితే, తక్షణమే సీజ్ చేయడంతో పాటు, ఉన్నతాధికారుల నుంచి అనుమతులు తీసుకుని, ఆ అక్రమ అంతస్తులను కూల్చివేయడం జరుగుతుంది. బిల్డర్లు ఎవరైనా సరే చట్టాన్ని గౌరవించి, అనుమతులు పొందిన తర్వాతే పనులు చేపట్టాలి. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు," అని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాభివృద్ధికి కృషి చేయాలి

**రామగిరి, జూలై 10 :** నల్లగొండ పట్టణంలోని డైట్ కళాశాలలో ఆంగ్ల భాషోపాధ్యాయులకు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెల్-1 శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలుపరుస్తూ విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేసి, సమర్ధవంతమైన అభ్యాసకులుగా తయారు చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి సామాజిక స్థితిగతులు అన్నింటినీ పరిగణలోకి తీసుకుని వారి పట్ల సహానుభూతితో వారి వైయక్తిక విభేదాలను దృష్టి యందుంచుకుని అందుకు అనుగుణంగా విద్యాబోధన అందించాలని తెలిపారు. ఈ శ్రీనివాస్ గౌడ్, డైట్ ప్రిన్సిపాల్ నరసింహ, సెంటర్ ఇన్‌చార్జి రఘుపాల్ రెడ్డి, రిసోర్స్ పర్సన్లు అనురాధ, విష్ణు, శ్రీనివాస్, ఉమాశంకర్, సత్యనారాయణ శ్రీధర్ పాల్గొన్నారు.



# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలి

**- క్షేత్రస్థాయిలో సర్ నిర్వహణ పైఆర్డీవోలకు తాసిల్దారులకు గూగుల్ మీట్ నిర్వహణ**
**- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్**






**మెదక్,జులై,10,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పక్కాగా నిర్వహిస్తూ, నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. ఎస్ఐఆర్ లో భాగంగా కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వివరాల డిజిటలైజేషన్ క్షేత్రస్థాయిలో సర్ నిర్వహణ పై ఆర్డీవోలకు తాసిల్దారులకు గూగుల్ మీరు ద్వారా ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను జిల్లాలో పారదర్శకంగా చేపట్టాలని ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ వివరాల, నమోదు ఇప్పటివరకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఎంత శాతం పూర్తయ్యింది, ఓటర్లు అందరికీ ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ పూర్తయిందా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో లేని ఓటర్లకు కూడా సమాచారం అందించాలని, గడువు లోపు వారు తమ ఎన్యూమరేషన్ ఫారంలు తిరిగి అందించేలా చూడాలన్నారు. జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లిన వారి ఎన్యూమరేషన్ ఫారంలను జాగ్రత్తగా పరిశీలించాలని, వివరాలు సరి చూసుకున్న మీదట వారి కుటుంబ సభ్యుడి సంతకంతో తీసుకోవచ్చని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వివరాల డిజిటలైజేషన్ ను ఏకకాలంలో సమాంతరంగా నిర్వహించాలని అన్నారు. ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంలో పొందుపర్చిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా నిర్ధారణ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.. ఓటర్లతో మర్యాదపూర్వకంగా మెలగాలని, ఓటరు మ్యాపింగ్ విషయంలో సహకారం అందించాలని సూచించారు. ప్రతి బీఎల్ఓ దగ్గర ఓటరు జాబితా తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన, డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తిస్తూ, ఓటరు జాబితాలో మార్కింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, సకాలంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు బీఎల్ఓ లకు తగిన సహకారం అందించాలని అందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో , మెదక్ ఆర్డిఓ రమాదేవి, ఎన్నికల సూపరిండెంట్ గఫార్, ఆర్డీవోలు, తాసిల్దారులు ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ముత్తంగి డివిజన్ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ: సేవాభావంతో ముందుకొచ్చిన శాపురం నర్సింహా రెడ్డి



**పటాన్‌చెరు, జూలై 10:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ముత్తంగి పరిధిలోని వెలిమెల, సందుగూడెం మరియు వెలిమెల తండా గ్రామాల్లో నిత్యం సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముత్తంగి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాపురం నర్సింహా రెడ్డి , కార్మికులకు స్వయంగా చీరలను అందజేశారు. సమాజానికి వెన్నెముక పారిశుధ్య కార్మికులు: శాపురం నర్సింహా



రెడ్డిఈ సందర్భంగా శాపురం నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. "ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం ఎండనక, వాననక నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులు సమాజానికి వెన్నెముక వంటి వారు. వారి నిస్వార్థ సేవలను గుర్తించి, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత" అని కొనియాడారు. ముత్తంగి డివిజన్ ప్రజలకు నిరంతరం సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం, ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ఘనంగా కేకే జన్మదిన వేడుకలు




**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/జూన్10**

కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హమీదుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,బర్డే కేకును కాంగ్రెస్ శ్రేణుల సమక్షంలో కట్ చేసి టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు,ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు,హమీద్ లు మాట్లాడుతూ అసలు సిసలైన తెలంగాణ వాది ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తూ సాదాసీదా జీవితం గడిపే వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి అన్నారు,నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినా ప్రజల పక్షాన ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత కూడా నిజాయితీగా ఉన్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి అన్నారు, రాజకీయాలకు రాకముందే ఉద్యమ కారుడిగా తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేశాడని,వామపక్ష భావజాలం కలిగి అట్టడుగు ప్రజలకు సేవ చేసిన చరిత్ర మహేందర్ రెడ్డి కే దక్కుతున్నదన్నారు,ప్రభుత్వం ఏర్పడ్డాక సిరిసిల్ల నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అట్టడుగు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్న వ్యక్తి మహేందర్ రెడ్డి అన్నారు,మహేందర్ రెడ్డి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నామని పర్శ హన్మాండ్లు హమీదులు పేర్కొన్నారు,నాయకులు గంగి స్వామి రాజనర్సింహారెడ్డి,చేకూరి మహేష్,బలరాం రెడ్డి,అంజా గౌడ్,ఎలుక రాజు,నర్సింలు,శెట్టి రవి, అంజిరెడ్డి,రాఘవేంద్రరెడ్డి,పోచయ్య,నాంపల్లి,శ్రీనివాస్, లక్ష్మణ్, శంకర్, అజం,లక్ష్మణరావు,భగవంతురావు, భాస్కర్, భాస్కర్ నాయక్,రాజయ్య,వెంకటి,బాల్ రెడ్డి,అన్నీ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిపై హైడ్రా నిఘా.. బీరంగూడలో కంచె వేసి బోర్డు ఏర్పాటు!





**అమీన్‌పూర్, జూలై 10:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ మండలం, బీరంగూడ పరిధిలో ప్రభుత్వ భూములను కాపాడేందుకు హైడ్రా అధికారులు దూకుడు పెంచారు. సర్వే నంబర్ 767లో ఉన్న 142 గజాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు జరిగిన ప్రయత్నాన్ని అధికారులు సమర్థవంతంగా అడ్డుకున్నారు.స్థానికుల నుండి అందిన ఫిర్యాదుల మేరకు స్పందించిన అధికారులు, వెంటనే సదరు స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వ భూమిగా ధృవీకరించారు. ఆక్రమణలను అరికట్టే చర్యలలో భాగంగా, ఆ 142 గజాల స్థలం చుట్టూ రక్షణ కంచెను ఏర్పాటు చేయడంతో పాటు, "ఈ స్థలం హైడ్రా ఆధీనంలో ఉంది" అని పేర్కొంటూ అధికారిక హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటు చేశారు.ఈ స్థలంలోకి అనుమతి లేకుండా ఎవరైనా ప్రవేశించినా లేదా ఆక్రమించే ప్రయత్నం చేసినా కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. ఏదైనా సమాచారం కోసం ప్రజలు హైడ్రా కంట్రోల్ రూమ్ నంబర్లు 91541 70992, 90001 13667 లను సంప్రదించవచ్చని సూచించారు.




# ఈవీఎం గోదాం పరిశీలన...!

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...!!**



**జనగామ, జూలై 10 :** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల ఈవీఎం గోదాంను...జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో జనగామ ఆర్డీఓ గోపీరాం, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నులిపురుగులపై అవగాహన సదస్సు డాక్టర్ కుమార్ రెడ్డి

**- జూలై 13 వ తేదీ సోమవారం రోజున జాతీయ నులిపురుగుల**
**-దినోత్సవం విజయవంతం చేయాలి డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి**

**చేగుంట జూలై 10 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రోజున నులి పురుగులపైజూలై 13 వ తేదీ సోమవారం రోజున జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు జాతీయ నులిపురుగుల దినోత్సవం శుక్రవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చేగుంట నందు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ శిక్షణ కార్యక్రమంలో ఆల్బెండజోల్ టాబ్లెట్లు ఇచ్చే విధానాన్ని అంగన్వాడీలకు ఆశాలకు మరియు ఆరోగ్య సిబ్బందికి ముందస్తుగా మీటింగ్ ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి మాత్రలు 1-19



సంవత్సరాల వయసులోపు పిల్లలందరికీ ఆల్బెండజోళ్ళ మాత్రలను ప్రత్యక్షంగా నులి పురుగుల నిర్మూలన మాత్రలను మింగించడం జరుగుతుంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చేగుంట పరిధిలో 1-19 సంవత్సరాల వయసుగల పిల్లలు 9636 మందినీ గుర్తించడం జరిగింది వీరందరికీ కూడా 13 సోమవారం రోజున ఆల్బెండజోల్ మాత్రలను అందించడం జరుగుతుంది. 13వ తేదీ మిగిలిపోయిన పిల్లలందరికీ కూడా ఈనెల 20వ తేదీ సోమవారం రోజు మాపప్ డే కార్యక్రమం లో భాగంగా మిగిలినపోయిన వారందరికీ కూడా ఆల్బెండజోలు మాత్రలు అందించడం జరుగుతుంది ఇట్టి శిక్షణ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తో పాటు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు. సి హెచ్ ఓ సంపతి ,పి హెచ్ ఎన్ మల్లేశ్వరి ,సూపర్వైజర్ పల్లవి కరణం నాగమణి పాల్గొనడం జరిగింది

# రేనికుంట పిఎసిఎస్ చైర్మన్ గా నమిల మహేందర్ గౌడ్

**- నమ్మినబంటుకు అరుదైన గౌరవం....**



**రాజాపేట, జూలై 10 :**

కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు నమ్మినబంటుగా ఉంటూ ఎనలేని సేవలు అందిస్తున్న రాజపేటకు చెందిన నమిల మహేందర్ గౌడ్ కు పార్టీ పరంగా తగిన గౌరవం దక్కింది. రాజాపేట మండలం రేణిగుంట పిఎసిఎస్ చైర్మన్ గా నమిల మహేందర్ గౌడ్ నామినేట్ అయి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. తన 36 సంవత్సరాలు రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీలోనే 54 సంవత్సరాలైనా మహేందర్ గౌడ్ కొనసాగుతుండగా, మొదటిసారి ప్రజాప్రతినిధిగా ఆయన ఎంపికయ్యారు. ఎలాంటి ఇతర వ్యాపకాలు లేకుండా కేవలం రాజకీయంగానే పూర్తి సమయం కేటాయిస్తూ పార్టీకి ప్రజలకు కార్యకర్తలకు నమిల మహేందర్ గౌడ్ ఎనలేని సేవలందిస్తున్నారు. ఇతర పార్టీలు సైతం మహేందర్ గౌడ్ నిబద్ధత పట్ల అభినందిస్తారు. 1990 లో రాజకీయంగా యువజన కాంగ్రెస్ ద్వారా అరంగేట్రం చేసిన నమిల మహేందర్ గౌడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కొనసాగారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నియమితులైన మహేందర్ గౌడ్ ఆలేరు ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు గా కొనసాగారు 2004 నుండి 2010 వరకు ఓబీసీ మండల అధ్యక్షులుగా మహేందర్ నియమితులయ్యారు. తర్వాత 2019లో రాజపేట ఎంపీటీసీ స్థానానికి పోటీ చేసి ఓటమిపాలయ్యాడు. మొక్కవోని ధైర్యంతో ప్రజల మధ్యనే ఉంటూ పార్టీకి సేవలు చేస్తూ కొనసాగుతున్న మహేందర్ గౌడ్ 2016 నుండి పది సంవత్సరాలపాటు రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగారు. అసెంబ్లీ ఎన్నికల్లో 1994లో డాక్టర్ నగేష్, ఎంపీ ఎన్నికల్లో, ఉప ఎన్నికల్లో మోత్కుపల్లి నరసింహులుకు 1999లో గెలుపు కోసం కృషి చేశారు. రాజకీయ పరిస్థితులు వేగంగా మారడంతో ఆయనకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కలేదు. అయినప్పటికీ పార్టీ అధిష్టానం నిర్ణయించిన వ్యక్తికి గెలుపు కోసం మహేందర్ గౌడ్ అహర్నిశలు కృషి చేసారు. మిగతా పార్టీల నాయకులు సైతం మహేందర్ గౌడ్ రాజకీయంగా చేస్తున్న సేవలను కొనియాడుతూ ఆదర్శంగా తీసుకుంటున్నారు. ఎట్టకేలకు తన 36 సంవత్సరాల రాజకీయ జీవితంలో మొదటిసారి రాజకీయ ప్రజాప్రతినిధిగా ప్రభుత్వ విప్ అలేరి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో నియమితులయ్యారు. దీంతో మహేందర్ గౌడ్ స్నేహితులకు అభిమానులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలకు ఎనలేని ఆనందం కలిగింది. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతూ నమిల మహేందర్ గౌడ్ ను అభినందించారు.

# రుద్రారం శ్రీ గణేష్ దేవస్థానంలో పారదర్శకంగా బహిరంగ టెండర్లు



**పటాన్‌చెరు, జూలై 10:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రుద్రారం గ్రామంలోని శ్రీ గణేష్ దేవస్థానంలో మొట్టమొదటిసారిగా దేవస్థాన వ్యయానికి సంబంధించి సీల్డ్ టెండర్లను బహిరంగంగా నిర్వహించారు. ఈ టెండర్ ప్రక్రియలో పలువురు కాంట్రాక్టర్లు పనులు దక్కించుకున్నారు.

**టెండర్లు దక్కించుకున్న వారి వివరాలు:**



అన్నసంతర్పణకు వంట చెరుకు: బి. శివరాములు (రుద్రారం), కూరగాయల సరఫరా: ఎస్. లక్ష్మణరావు (సంగారెడ్డి), చలువ పందిర్లు: ఎం. సాయి ప్రసాద్ (కోహిరు), టెంట్ సామాగ్రి: గాజుల భాస్కర్ (రుద్రారం),ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సరఫరా: సువర్ణ సెక్యూరిటీ సర్వీస్ (రామచంద్రాపు రం), నిత్య పూజకు పూలు, దండల సరఫరా: టి. శ్రీనివాస్ (సంగారెడ్డి).

**ప్రదక్షణ మండపంలో 32 గణపతుల విగ్రహాల శంకుస్థాపన**

దేవస్థాన అభివృద్ధిలో భాగంగా ప్రదక్షణ మండపంలో దాతల సహకారంతో 32 గణపతుల విగ్రహాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ శర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. లావణ్య, దేవస్థానం చైర్మన్ అల్లంరెడ్డి హరిప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.వీరితో పాటు పాలకమండలి సభ్యులు పి. నర్సింహులు, కె. కృష్ణవేణి, బి. మంజుల, ఎ. నాగరాజు గౌడ్, జె. సంతోష్ శర్మ, పి.వి. నరసింహులు, బి. జ్ఞానేశ్వర్, పి. నారాయణ, పి. ఆదిత్య రెడ్డి, పి. రుక్మా రెడ్డి, ఎన్. నరసింహారెడ్డి, పి. మధుసూదన్ రెడ్డి, ఎ. నరసింహ గౌడ్, గ్రామ పెద్దలు, భక్తులు మరియు ఆలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన మేయర్

**రామగుండం,జులై 10 -**

ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న దీర్ఘకాలిక సమస్యలను కూడా వార్డు సందర్శనలో పరిష్కరిస్తున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. వార్డు సందర్శనలో భాగంగా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ,కమిషనర్ జె.అరుణ శ్రీ తో కలిసి శుక్రవారం 23 డివిజన్ ప్రగతి నగర్ లో పర్యటించారు.ఈ సందర్భంగా ప్రగతి నగర్ కాలువ నుండి ప్రవహిస్తున్న నీరు ఎన్ టి పి సి ప్రహారీ గోడ ప్రక్కన కొన్ని ఏండ్లుగా నిలిచి పోయి ఉన్న విషయాన్ని స్థానిక కార్పొరేటర్ బెంద్రం సునీతా రాజిరెడ్డి ఆయన దృష్టికి తీసుకువచ్చారు.మేయర్ ఆదేశాలతో జెసిబి యంత్రాలు,బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో చెట్ల గుబుర్లన్నీ తొలగించి కాలువ శుభ్రం చేశారు.ఎన్ టి పి సి పిటిఎస్ లోపలి వైపు ఉన్న ఉన్న డ్రెయిన్ లోకి ఈ నీరు వెళ్ళేలా చేశారు.మేయర్,కమిషనర్ పిటిఎస్ లోపలకు వెళ్ళి ఈ కాలువకు అనుసంధానంగా ఉన్న అక్కడి కాలువ కూడా శుభ్రం చేసి తట్టుకున్న వ్యర్థాలను తొలగించడంతో నిలువ ఉన్న నీరు ప్రవహించడం ప్రారంభమై కొన్ని ఏళ్లుగా ఇంకిపోవడం తప్పా మరో మార్గంలేని కాలువకు మోక్షం లభించింది. మేయర్,కమిషనర్ తీసుకున్న చొరవతో



ప్రగతి నగర్ నుండి వస్తున్న కాలువ ఏ ఆటంకం లేకుండా సాఫీగా ప్రవహిస్తుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ కాలువకు ఎన్ టి పి సి అధికారులు ఏర్పాటు చేసిన గ్రిల్స్ కు ప్లాస్టిక్ చెత్త తట్టుకొని కాలువ పూడుక పోయి ఎవరూ పట్టించుకొకపోవడంతో నీరు అలాగే నిలిచి ఉందని తద్వారా వర్షాకాలంలో ప్రగతి నగర్ ఇళ్ల లోకి నీరు వచ్చేవని,మరో సారి కాలువ పూడుక పోకుండా పైపులు వేయించే ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారని పేర్కొన్నారు.ప్రస్తుతం రామగుండం నగర పాలక సంస్థ చేపట్టిన పూడిక తొలగింపు చర్యల కారణంగా వర్షాకాలంలో నీళ్ళు లోకి వచ్చే ప్రమాదం తప్పిందని,నగర ప్రజలు కూడా సహకరించి ప్లాస్టిక్ బాటిల్లు,చెత్త కాలువల్లో పడ వేయవద్దని,మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు.ఈ కాలువ సాఫీగా ప్రవహించడానికి ఎన్ టి పి సి అధికారులు కూడా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,టిపిఎస్ నవీన్,జూనియర్ అసిస్టెంట్ చంద్రా రెడ్డి,సానిటరీ జవాన్ సంపత్,ఎకో వారియర్స్ కన్సల్టెన్సీ బృంద సభ్యులు స్వరూప్,మహేంద్ర,వాటర్ సప్లయ్ సూపర్ వైజర్ శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపాలి

**- మండల వ్యవసాయ శాఖ అధికారి వాహిని**



**( దంతాలపల్లి)** వర్షాభావ పరిస్థితులపై ప్రత్యామ్నాయ మరియు పంటలపై మార్పిడి అవగాహన సదస్సును శుక్రవారం దంతాలపల్లి మండల పరిధిలోని గున్నేపల్లి గ్రామంలో మరియు పెద్ద ముప్పారం గ్రామాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వాహిని గారు హాజరై ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలైన పెసర్లు కందులు మినుములు ఆయిల్ పామ్ బొబ్బర్లు జొన్నలు ఎంపిక చేసుకోవాలని శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. అలాగే పంట మార్పిడి ద్వారా భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు దిగుబడులు ఆదాయం పెరుగుతాయని వివరించారు. రైతులకు ప్రభుత్వ సూచనలు శాఖ అందిస్తున్న సేవలు వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సమగ్ర పంట నిర్వహణపై అవగాహన కల్పించారు.అదేవిధంగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుంచి ఇరిగేషన్ ఏఈ భరత్ పాల్గొని నీటి వనరులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గున్నేపల్లి రైతు వేదిక యందు గున్నేపల్లి గ్రామ సర్పంచ్ పొన్నాల ప్రణవి ఉమేష్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారి ఆమని పెద్దముప్పారం రైతు వేదికలో క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఉదయ్ కిరణ్
రైతులు మరియు గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల హక్కుల పరిరక్షణపై పోరాడుదాం

**- ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ కేసులను కఠినంగా అమలు చేయాలి.**

**- ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజయేందర్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్**




**(దంతాలపల్లి)**
రాజ్యాంగం దళితులకు ఇచ్చిన హక్కులు పరిరక్షణకై దళితులు ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ ఎస్సి జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజయేందర్ రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్ కోరారు.ఈ సందర్భంగా సంయుక్తంగా మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవం హక్కులు సమానత్వం న్యాయం కోసం జరిగే ఉద్యమాలలో దళిత బిడ్డలంతా భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు.దళితులపై జరుగుతున్న దాడులు అన్యాయాలను అరికట్టాలని దళితులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.భూమి లేని నిరుపేదలకు సాగు భూమిని ఇంటి స్థలాలను అందజేయాలి అని డిమాండ్ చేశారు.ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లను అమలు చేయాలి,దళిత విద్యార్థులకు స్కాలర్షిప్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు, దళిత విద్యార్థులకు యువతకు ప్రభుత్వ ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కులవివక్షత నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చే నిధులను దుర్వినియోగం కాకుండా దళితుల సంక్షేమనికి కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం నాయకులు రమేష్ వెంకన్న వీరస్వామి శివశంకర్ ఉపేందర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడి విజయవంతం

**- వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహణ**

**హైదరాబాద్,**
విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ నేడు రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి యత్నించారు ఈ సందర్భంగా పోలీస్ మరియు విద్యార్థి నేతల మధ్యలో స్వల్ప తోపులాట జరిగింది ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఏ.ఐ.ఎస్.బి , ఏ.ఐ.ఎస్. ఎఫ్, ఎస్.ఎఫ్. ఐ, పి.డి.ఎస్.యు, ఏ.ఐ.ఎఫ్. డి.ఎస్ , పి.డి.ఎస్.యు, ఏ.ఐ.పి. ఎస్.యు సంఘాల నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు విద్యా సంవత్సరం ప్రారంభమైన ఇప్పటివరకు ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డ్రెస్సులు సకాలంలో ప్రభుత్వం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారన్నారు , అంతేకాకుండా రాష్ట్రంలో కొన్ని ఏళ్లుగా పెండింగ్లో ఉన్న వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులను విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను కుదించే ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని వారు సూచించారు పెండింగ్లో ఉన్నటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేస్తూ ప్రభుత్వ కళాశాలలో మధ్య భోజన పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి కోరారు అంతే రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం 2009 నీ అమలు చేసి నూతన జాతీయ విద్యా విధానం 2020 కి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేస్తూ , కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టడానికి ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడి సందర్భంగా డిమాండ్ చేశారు.




# వృత్తి గౌరవాన్ని నిలబెట్టుకున్న వారే నిజమైన జర్నలిస్టులు

**-మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి**






**హైదరాబాద్:జులై,10,(మెదక్ టుడే న్యూస్)**
ప్రజల ఆకాంక్షాలకు అనుగుణంగా, నీతి, నిజాయితీ, నిర్భీతితో పనిచేస్తూ, వృత్తి గౌరవాన్ని నిలబెట్టుకునేవారే నిజమైన జర్నలిస్టులని, అలాంటి వారినే సమాజం అక్కున చేర్చుకుంటు ఒదని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన కృతజ్ఞత సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులను కొందరు అంగట్లో సరుకుగా మార్చి, దాని విలువ లేకుండా చేసారని, ఈ చర్య వల్ల సమాజంలో దుష్పరిణామాలు చోటు చేసుకున్నాయని శ్రీనివాస్ రెడ్డి విచారం వ్యక్తం చేసారు. అక్రెడిటేషన్ అనేది వృత్తి గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలన్నారు. మీడియా రంగాన్ని కలుషితం చేస్తూ అపహాస్యానికి గురిచేస్తున్న వారిని గుర్తించి, వారికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీడియాలో చోటు చేసుకుంటున్న పరిణామాలను ఆసరగా చేసుకుంటూ, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులు సాధించుకున్న సౌకర్యాలను, చట్టాలను రద్దు చేసేస్తుందని, ఆ చర్యలను అడ్డుకోవాలంటే జర్నలిజం వృత్తి నిబద్ధతను మనం నిరూపించుకోవాల్సి ఉంటుందని ఆయన సూచించారు. సామాన్యుల భావప్రకటన స్వేచ్ఛకు సోషల్ మీడియా మంచి వేదిక అయినప్పటికీ, అందులో మంచితో సమానంగా చెడు, కల్పితాలు, అవాస్తవాలు ట్రోల్ అవుతుండడంటో దానికి విలువ లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంతోనే దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం సవరిస్తూ కఠినమైన నిర్ణయాలను తీసుకోబోతుందని ఆయన అప్రమత్తం చేసారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో వీడియో జర్నలిస్టులు సంఘటితమై బలమైన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఫోటో గ్రఫీ డే మాదిరిగానే వీడియో గ్రఫీ డే ను కూడా నిర్వహించడానికి అకాడమీ యోచిస్తుందన్నారు. ఏఐ ను తట్టుకొని నిలబడే విధంగా వీడియో జర్నలిస్టులకు అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహిస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేనివిధంగా వీడియో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి తమ సంఘం కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఆయా మీడియా సంస్థల్లో పనిచేస్తున్న వీడియో జర్నలిస్టులతో పాటు ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు వర్తింపజేసేందుకు తాము నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వీడియో జర్నలిస్టులను తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని విరాహత్ అలీ కోరారు. తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరీష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సన్నీ, అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు, రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు వనం నాగరాజు, టీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్, తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టులకు మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అక్రెడిటేషన్ కార్డుల ప్రదానోత్సవం జరిగింది.

# 1 - 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ అల్బెండజోల్ టాబ్లెట్లు వేయించడం

**- చేతుల శుభ్రత వల్ల అనేక వ్యాధులను నివారించవచ్చు .**


**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్**




**మెదక్,జులై,10,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
ఈనెల 13 తారీకున నిర్వహించే . జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లాలో ఈ కార్యక్రమా నిర్వహణపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గణేశ్వర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జూలై 13 జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ( నేషనల్ డీ - వార్మింగ్ డే) సంధర్భంగా 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలన్నారు.ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంభందించిన ట్రైనింగ్ లను పి.హెచ్.సి.లలో పూర్తి చేశామని , వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాఠశాలలు , కళాశాలలలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అవగాహన కల్పిస్తున్నారని, జిల్లాలో1-19 సంవత్సరాల పిల్లలు 181425 ( లక్షా ఎనభై ఒకవేయి నాలుగు వందల ఇరవై ఐదు ) వుండగా 236400 ( రెండు లక్షల ముప్పై ఆరువేల నాలుగు వందల ) అల్బెండజోల్ మాత్రలు సిద్ధంగా ఉంచామని , అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరిపడ మాత్రలను పంపించామని, ఉదయం స్కూల్ లో ప్రార్ధన చేసిన తర్వాత పిల్లలకు చేతుల పరిశుభ్రత, అల్బెండజోల్ మాత్రల గురించి తెలియజేయాలన్నారు. ఈనెల 13వ తేదీన మాత్రలు వేసుకోని పిల్లలకు తేది: 20.07.2026 నాడు మాపప్ కార్యక్రమం. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు , ఆశ కార్యకర్తలు పాఠశాలల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.అల్బెండజోల్ మాత్ర - కడుపులో పెరిగే నులిపురుగులను నిర్మూలిస్తుంది. పిల్లలలో మంచి ఎదుగుదలతో పాటు చురుగ్గా, మానసిక శారీరక ఆరోగ్యంగా వుంటారు .. అల్బెండజోల్ వల్ల పిల్లలకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు . నిపుణులైన పిల్లల వైద్యుల సేవలు . అందుబాటులో ఉంచుతున్నామన్నారు.. గోర్లు శుభ్రంగాను, చిన్నవిగా వుండాలని, శుభ్రమైన నీటినే త్రాగాలని,తినే పదార్థాలపై మూతలు పెట్టాలని, పండ్లు కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని, భోజనం చేసేముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన తరువాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, బహిరంగ మల విసర్జన చేయరాదన్నారు. మరుగుదొడ్డిని ఉపయోగించాలని,పాదరక్షలు ధరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కడుపులో నులి పురుగులు వుంటే పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, అలసట, శారీరక మానసిక అభివృద్ధి సరిగ్గా ఉండకపోవడం, ఆకలి లేకపోవడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బలహీనత, బరువు తగ్గడం మొదలైన అనేక సమస్యలు వుంటాయని, నులిపురుగుల నిర్మూలన ( అల్బెండజోల్ మాత్ర ) వల్లచదువులు, ఆట పాటల్లో చురుగ్గా వుండడం , మెరుగైన రక్తహీనత, మెరుగైన పోషకాహార స్థితి, పాఠశాలలో మెరుగైన హాజరు ( డ్రాప్ అవుట్ లేకపోవడం) మొదలైన అనేక ప్రయోజనాలు వున్నందున ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వొకేషనల్ కళాశాలలు, రిహాబిలిటేషన్ సెంటర్లు, రెస్క్యూ హోమ్స్, లేబర్ , మైగ్రెంట్, స్ట్రీట్ చిల్డ్రన్ హోమ్స్ , చైల్డ్ కేర్ హోమ్స్ , అనాధ ఆశ్రమాలు , అంగన్వాడి సెంటర్లు అన్నీ చోట్ల వుండే పిల్లల కోసం ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేసి పర్యవేక్షణ చేస్తున్నామని ,మీ పిల్లలను నులిపురుగుల ( సాయిల్ ట్రాన్స్మిటెడ్ హెల్మంతీస్ )నుండి రక్షించాలని, 13 తేది నాడు అల్బెండజోల్ మాత్రలు వేసుకోని పిల్లల కోసం 20 వ తేది నాడు మాపప్ కార్యక్రమం నిర్వహిస్తామని, జిల్లా అధికారులు , మీడియా , ప్రభుత్వ , ప్రైవేట్ విద్యా సంస్థలు, తలిదండ్రులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ తెలిపారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ**



**మెదక్,జులై,10,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అన్నారు. శుక్రవారం న్యూ ఢిల్లీ నుండి కార్యదర్శి నవీన్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నుండి అర్హత కలిగిన ప్రతి భారత పౌరుడు, ఆయా నియోజకవర్గంలో సాధారణ నివాసితులు, చట్టపరంగా అనర్హులు కాని వారు ఓటరుగా నమోదు కావచ్చని తెలిపారు. ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 తేదీ నాటికి డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, దేశ వ్యాప్తంగా గతంలో కూడా పలు మార్లు ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క అర్హులైన పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా జిల్లా ఎన్నికల అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు. దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1 వేయి 200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ 99.6 శాతం, డిజిటైజేషన్ ప్రక్రియ 21.94 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన ఫారాలు ఈరోజు పంపిణీ పూర్తి చేసి డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ చేసిన డాటా ఆధారంగా ఎన్యుమరేషన్ ఫారాలను సరిచూసుకొని డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఎన్నికల విభాగం సూపరిండెంట్ గఫార్ ఎన్ని కల విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..